క్లుప్తంగా

మహేందర్‌రెడ్డికి సన్మానం


మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న సురేందర్‌రెడ్డి

షాబాద్: రాష్ట్ర శాసన మండలి చీఫ్ విప్‌గా ఎన్నికైన డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి పీసరి సురేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం షాబాద్ సహకార సంఘం ఉపాధ్యక్షుడు మద్దూరు మల్లేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శ్రీరాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, బాల్‌రాజ్, కుమ్మరి వేణు తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాకప్పి బొకే అందజేసి సత్కరించారు.

కొందుర్గుకు రానున్న సీఎం

కొందుర్గు: కొందుర్గు మండల చరిత్రలో ముఖ్యమంత్రి రావడం మొదటిసారి అని స్థానికులు పేర్కొంటున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు షాద్‌నగర్ నుంచి పరిగి వైపు వెళుతూ అక్కడ తన వాహనాన్ని నిలిపినట్లు, మహబూబ్‌నగర్ వెళ్లడానికి రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఆయన నిధులు మంజూరు చేశారని స్థానికులు గుర్తు చేశారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి అధికార హోదాలో కొందుర్గు మండలానికి హాజరుకాలేదని సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా వాసి కావడం, మారుమూల గ్రామాలను అభివృద్ధి చేయాలనే తపన, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషి ఫలితంగానే వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా సీఎం కొందుర్గు మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు భూమిపూజ చేస్తారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

బాలాజీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు


స్వామివారి గజవాహన సేవలో భక్తులు

చేవెళ్ల: మండల కేంద్రంలోని బాలాజీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో ఉదయం అభిషేకం, వేదపారాయణం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గజవాహన సేవపై ఊరేగించారు.

నూతన కమిటీ సభ్యులకు సన్మానం


మలిపెద్ది శంకర్, శ్రీనివాస్‌గుప్తాలను సన్మానిస్తున్న ఆర్యవైశ్యసంఘం నాయకులు

షాద్‌నగర్: కాశీ అన్నపూర్ణ సత్రం కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మలిపెద్ది శంకర్, సత్రం కార్యవర్గ సభ్యుడిగా మలిపెద్ది శ్రీనివాస్‌గుప్తాను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని పలువురు నాయకులు సత్కరించారు.

విజయ దశమికి ఏర్పాట్లు

ఆమనగల్లు: దసరాను పురస్కరించుకుని పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్ అన్నారు. కొనసాగుతున్న పనులను వైస్ చైర్మన్ దుర్గయ్య, బీజేపీ నాయకుడు గోరటి నర్సింహులుతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం రాంపాల్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్నట్లుగా.. ఈ ఏడు ఉత్సవ ఏర్పాట్లు చేయిస్తున్నామని, రచ్చకట్ట వద్ద పూజల అనంతరం ఊరేగింపుగా కాలేజీ గ్రౌండ్‌లో సంబురాలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు.

జానారెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

ఆమనగల్లు: మాజీ హోంమంత్రి కుందూరు జానారెడ్డిని గురువారం కాంగ్రెస్ ఆమనగల్లు పట్టణ నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ గుర్రం కేశవులు కలిసి సత్కరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆమనగల్లు: ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 20 చెక్కులను, గురువారం పట్టణంలోని కేడీఆర్ కాలేజీలో లబ్ధిదారులకు పార్టీ మండల అధ్యక్షుడు జగన్, మాజీ అధ్యక్షుడు రాములు, పట్టణ అధ్యక్షుడు మానయ్యలు పంపిణీ చేశారు.


చేవెళ్ల: ముడిమ్యాల గ్రామంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


షాబాద్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా సద్దుల బతుకమ్మ సంబరాలు


మొయినాబాద్: చిలుకూరులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

చేవెళ్ల, షాద్‌నగర్‌లోని నియోజక వర్గాల్లో గురువారం సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఒక చోట చేరి బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో వేడుకలను జరుపుకున్నారు. అనంతరం సమీపచెరువులు, పుష్కరిణిలో నిమజ్జనం చేశారు.


షాద్‌నగర్ రూరల్: బతుకమ్మలతో మహిళలు


కొత్తూరులో..


చేవెళ్ల: కమ్మెట గ్రామంలో...


షాబాద్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు


చేవెళ్ల: బతుకమ్మ ఆడిన చేవెళ్ల డిపో మేనేజర్ అరుణతో మహిళలు

టీచర్ ఉద్యోగం సాధించిన విద్యార్థినులు


ఫర్హాన బేగం (స్కూల్ అసిస్టెంట్)


ఫాతిమా పిర్దోస్ (ఎస్‌జీటీ)


శ్రీలత (ఎస్‌జీటీ)

చేవెళ్ల: మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారు. చేవెళ్ల మండలంలో ముగ్గురు, వీరిలో ఆలూరు గ్రామం నుంచి ఇద్దరు మైనార్టీ విద్యార్థినులు ఉన్నారు. ఎండీ హనీఫ్ కూతురు ఫర్హాన బేగం స్కూల్ అసిస్టెంట్ ఉర్దూమీడియం, ఆలూరుకు చెందిన సయ్యద్ సలీమ్ కూతురు ఫాతిమా పిర్దోస్ ఎస్‌జీటీకి మొదటి ప్రయత్నంలో ఎంపికయ్యారు. దేవునిఎర్రవల్లి గ్రామానికి చెందిన కావలి వెంకటయ్య కూతురు కావలి శ్రీలత ఎస్‌జీటీలో ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా వారిని ఆయా గ్రామాల్లోని నాయకులు, ప్రజలు అభినందించారు.

అర్హులందరికీ రుణమాఫీ

ఇబ్రహీంపట్నం రూరల్: అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఎంపీపటేల్‌గూడ పీఏసీఎస్ చైర్మన్ మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధి బొంగ్లూర్‌లో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం ద్వారా రైతులకు రూ.2 కోట్లు ఇవ్వడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పోచారంలో నిర్మించిన గోదాంను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి, సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

పంటలపై దృష్టి సారించాలి

పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

యాచారం: స్వల్పకాలంలో చేతికొచ్చే పంటల సాగు వైపు రైతులు దృష్టి సారించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గునుగల్, మొగుళ్లవంపు, యాచారం, నందివనపర్తి, చౌదర్‌పల్లి తదితర గ్రామాల్లో గరువారం వ్యవసాయ శాస్త్రవేత్తలు వరి, ఆముదం, పత్తి తదితర మెట్ట పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెగుళ్ల, పురుగుమందు నివారణ కోసం రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అత్యధికంగా కూరగాయలు, ఆకుకూరల సాగుతో మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎల్. కృష్ణ, చంద్రమోహన్, రాంగోపాల్, కిరణ్‌బాబు, లక్ష్మణ్,


చౌదర్‌పల్లిలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్త కృష్ణ తదితరులు

మండల వ్యవసాయాధికారి రవినాథ్, వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్‌కుమార్, రైతులు కొంగళ్ల జోగిరెడ్డి, రఘుమారెడ్డి, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల: పూజలో ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, చేవెళ్ల మాజీ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి

వైభవంగా దుర్గామాతకు పూజలు

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా మండపాల వద్ద ప్రతిష్ఠించిన అమ్మవారిని ఘనంగా పూజలు చేస్తున్నారు. గురువారం దుర్గామాత అలంకరణలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.


షాద్‌నగర్: పూజలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తదితరులు


కొత్తూరు: అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి


షాబాద్: దుర్గామాత పూజలో ఎమ్మెల్యే కాలె యాదయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి


మొయినాబాద్: పెద్దమంగళారంలో దుర్గామాతకు పూజలు చేస్తున్న నాయకులు


మొయినాబాద్ రూరల్: అమ్డాపూర్‌లో దుర్గామాతకు పూజలు చేస్తున్న భక్తులు

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత

డాక్టర్ భాస్కరయోగి



ప్రవచనాలు బోధిస్తున్న భాస్కరయోగి

చేవెళ్ల: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ పి భాస్కరయోగి తెలిపారు. ఈ నెల 5వ తేదీనుంచి ప్రారంభమైన శ్రీమద్రామాయణ ప్రవచనాలు గురువారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ఈశ్వరిఫంక్షన్ హాల్లో హిందూ ధార్మిక సమితి చేవెళ్లశాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు మానవుడిగా అవతారం ఎత్తడానికి కేవలం రావణాసురున్ని సంహరించటానికో లేక రాక్షసులను అంతంచేయడానికో కాదన్నారు. అసలు ధర్మం అంటే ఏమిటి దానిని ఎలా ఆచరించాలి? సత్యం అంటే ఏమిటి? సత్యాన్ని ఎల్లప్పుడూ ఎలా మాట్లాడాలి. వంటివి ఎన్నో మంచి విషయాలను మనుసులకు బోధించటానికే శ్రీరాముడు అవతారమెత్తారన్నారు. రాజులు రాజ్యపాలన ఎలా అందించాలనేది చూపించడానికే శ్రీరాముడు తన అద్భుతమైన పాలనతో అందరికీ ఆదర్శంగా నిలిచాడన్నారు. సర్వమానవ బంధాలను ఏవిధంగా ఎంత పవిత్రంగా పాటించాలో తను ఆచరించి అందరికీ చూపించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాఖ హిందూ ధార్మిక సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

హిందూ ధర్మ పరిరక్షణే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయం



తలకొండపల్లి: హిందూ ధర్మ పరిరక్షణే ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యమని పాలమూరు విభాగ్ సంఘచాల, న్యాయవాది శ్రీనివాసురెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వారం రోజులుగా నిర్వహించిన ప్రాథమిక శిక్షావర్గ శిబిరం గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆర్‌ఎస్‌ఎస్ పద సంచాలనం, కార్యకర్తలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసురెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయస్సు నుంచే హిందూ సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంచాలక్ నారాయణ, కార్యవహ ఆంజనేయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం


సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్న జిల్లా అధికార ప్రతినిధి కందూరు శ్రీధర్‌రెడ్డి

జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ అధ్యక్షుడు రాము

షాబాద్: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేయడమే లక్ష్యమని జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర స్వచ్ఛభారత్ సెల్ అధ్యక్షుడు రాము, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కూతురు మహేందర్ పేర్కొన్నారు. గురువారం సర్దార్‌నగర్, బోడంపహాడ్ గ్రామాల్లో బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీజేపీ చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందన్నారు. కేంద్రం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. దేశంలో బీజేపీని అతి పెద్ద రాజకీయ పార్టీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, మాణేయ్య, రాఘవేందర్, రాజకుమార్, విష్ణు, రాజు, నవీన్, నరేష్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

డైరెక్టర్ పదవి కేటాయింపుపై నిరసన


భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

శంకర్‌పల్లి: పట్టణంలో గురువారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యకు సొంత పార్టీ నుంచి నిరసన సెగ తాకింది. కొండకల్ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నేతకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవీ ఇవ్వడాన్ని గ్రామస్తులు తీవ్రంగా వ్యతిరేకించారు. శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు పీపీఈ కిట్ల పంపిణీకి వచ్చిన ఎమ్మెల్యేని నిలదీశారు. ఆయనకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చివరికి గ్రామస్తులు సూచించిన వ్యక్తికే డైరెక్టర్ పదవీ ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు.

చెక్కుల పంపిణీ...

శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి అర్హులైన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ


మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి, నిరసన తెలుపుతున్న కొండకల్ గ్రామస్తులు

అతిథి గృహం వద్ద నూతనంగా నిర్మించనున్న మహాలక్ష్మి క్యాంటీన్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి, వైస్‌చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు సహకరించాలి

దామరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తా

చేవెళ్ల: పంచాయతీ కార్మికుల సేవలను గుర్తించి ప్రతిఒక్కరూ సహకరించాలని దామరగిద్ద మాజీ సర్పంచ్ ఆర్ మధుసూదన్‌గుప్తా పేర్కొన్నారు. దామరగిద్ద గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీలో పనిచేసే కార్మికులకు దసర సందర్భంగా నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాభివృద్ధిలో వారు భాగస్వాములవుతున్నారని, పరిసరాలను శుభ్రంచేయడంలో ముందుంటున్నారన్నారు. చేసే కష్టానికి తగిన వేతనాలు కూడా లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వారి సేవలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజనమ్మ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


దుస్తులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ మధుసూదన్‌గుప్తా

ఆలూరులో..

మండలంలోని ఆలూరు గ్రామంలో ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు గ్రామంలోని పంచాయతీకి రెండు టెబుల్స్ అందజేశారు. గ్రామ పంచాయతీలో కారోబార్, కార్యదర్శి, సిబ్బంది ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ నరేష్, ఫ్రెండ్స్ హెల్పింగ్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.